




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
శుక్రవారం 16 మే 2025 పేజీలు 8

## మున్సిపాలిటీల అభివృద్ధికి
# ప్రత్యేక ప్రణాళికలు


అండర్ గౌండ్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 15): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటుగా పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో దాదాపు రు.40 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపాలిటీలో పదవ వార్డు చాలా పెద్దదని, ఆ వార్డు పరిధిలో ఉన్న సిఎస్కే విల్లాస్ నివాసిత ప్రాంతాలు అదికంగా ఉన్నాయన్నారు. గత పాలకులు ప్రణాళికా బద్దంగా పనులు చేయకోపోడంతో ఆయా ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలకు ఇంతకాలం ఇబ్బందులు తప్పలేదన్నారు. పలు మార్లు స్థానిక మాజీ కౌన్సిలర్ శ్రావణి తనతో వార్డు సమస్యలను గురించి మొరపెట్టుకునేదని గుర్తు చేశారు. కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీల అభివృద్ధికి టిడిఎస్ నిధుల ద్వారా రు.25 కోట్లు సమకూర్చామని రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రాజకీయాలకు అతీతంగా కాలనీల్లో ప్రజలు అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వార్డు అభివృద్ధికి నిరంతరంగా కృషిచేస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రావణి, జమృద్‌ఖాన్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, మున్సిపల్ కమీషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ పట్టన అద్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నాయకులు లగ్గనూరి భస్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, ఇబ్రాహిం, శ్రీకాంత్ రెడ్డి, నాగమణి, రమాదేవి, కాలనీ అద్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రబ్జామి, ప్రదాన కార్యదర్శి సోమ శేఖర్,సౌజత్, శివానంద్, శివరాంరెడ్డి, డాక్టర్ చందులాల్ రాతోడ్, బాలు, ఉస్మాన్, రంజిత్,బబ్బన్ సింగ్, ఉపేందర్ రాయ్,ఎంకె సింగ్, సుదాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన
## హామీలను నెరవేర్చాలి

- చెక్కులను తీసుకున్నావారికి ప్రభుత్వం తులం బంగారం బాకీ
- మహేశ్వరంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సబితాఇంద్రారెడ్డి


కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న సబితాఇంద్రారెడ్డి


మాట్లాడుతూన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 15): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వేంటనే అమలు చేయాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో 180 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లా డుతూ...గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం అమలు చేసి దానినే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూందని ,కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో చెప్పి నెరవేర్చాలేదని ప్రభుత్వం చెక్కులు ఇచ్చిన వారికి తులం బంగారం బాకీ ఉందని తెలిపారు. రైతు బంధు 15 వేలు ఇస్తామని ఇవ్వడంలేదని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఇంటింటికి నల్లా కనేషన్ ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు.గెలిచిన వంద రోజుల్లో ఆరు గ్యాంరటిలు అమలు చేస్తామని చేప్పి ఇచ్చిన హామీలను వంద రోజుల తరువాతనే ఎమైయ్యాయని ప్రశ్నింస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంలోనే రాజకీయలు ఉండాలని తరువాత అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలనే తపనతో ఉన్నానని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్ పాండు యాదవ్, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చాకలి యాదయ్య, తహాశీల్దార్ సైదులు,రెవిన్యూ అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో కంపు కొడుతున్న ఫిరంగినాలా



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 15) : శంషాబాద్ పట్టణం మధురానగర్‌లో చెత్తాచెదారంతో ఫిరంగి నాలా మురుగునీటితో నిండి కంపు కొడుతుంది. పందులు కుక్కలు వ్యర్థ పదార్థాల కోసం వెళ్లి మరణించి విషపూరితంగా దుర్వాసన వెదజల్లుతోంది. స్వైర విహారం చేస్తూ మధుర నగర్ కాలనీవాసులను నిద్ర లేకుండా చేస్తున్నాయి. శంషాబాద్ మున్సిపల్ శానిటేషన్ విభాగం అధికారులు పట్టించుకోకుండా ఉండడంతో విపరీతంగా దోమలతో మధురానగర్ కాలనీవాసులు రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవట్లేదు అని స్థానిక మధుర నగర్ కాలనీవాసులు అంటున్నారు. ఇప్పటికైనా ఫిరంగినాలను శుద్ధి చేసి మధురానగర్ కాలనీవాసులు రోగాల బారిన పడకుండా కాపాడాలని అంటున్నారు.



# ఆరోగ్యశ్రీ పథకంలో ఆరోగ్య మిత్రలది ఎంతో కీలక పాత్ర

**–జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఆరోగ్య శ్రీ పథకంలో ఆరోగ్య మిత్ర లు ఎంతో కీలకపాత్రను పోషిస్తున్నారని,అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందేవిధంగా రాఓగ్య మిత్రలు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఆరోగ్య మిత్రలతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఆరోగ్య శ్రీ పథకంద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్య మిత్రలు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,పబ్లిక్ హెల్త్ సెంటర్లలలో సరిపడా ఆరోగ్య మిత్రులను భర్తీకై పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువగా జరుగుతున్నాయని,వివిధ వ్యాధులకు సంబంధించిన పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని



ఆయన చెప్పారు. 2025,జనవరినుంచి ఏప్రిల్ నెలవరకు ప్ర భుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల నెలవారిగా పనితీరు డేటాను కూడ ముకుందరెడ్డి సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొత్తం 65,150 మంది రోగులకు సేవలందించగా,ప్రైవేట్ ఆసుపత్రుల్లో 23,985 కేసులను నిర్వహించాయన్నారు. ఈ పథకంలో వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి నిష్క్రియ టి.వి.వి.పి. ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టిని సారించవల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో అన్ని లబ్దిదారులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాధాన్యతను నిర్ధారించడానికి పాల్గొనే వాటాదరిమధ్య సహకారాన్ని పెంచాలన్నారు. జిల్లాలో మెరుగైన సమన్వయం,సమర్ధవంతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి కార్యాచరణ వ్యూహాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ హాస్పిటల్స్, డా. రాజేంద్రనాథ్,డిస్ట్రిక్ట్ కో– ఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ డా. సాయి నారాయణగౌడ్,డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆరోగ్య మహబూబ్ బాషా, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో శాశ్వత డ్రైనేజ్ పనుల అభివృద్ధి





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ లో ఇచ్చిన హామీ మేరకు శాశ్వత ప్రాతిపాదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పండ్లు చేపడుతున్నమని జీహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ ఫేస్ –2, ఎల్లారెడ్డి కాలనీలో సుమారు రూ.25 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కార్పొరేటర్, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దాదాపు 10 నుండి 15 సంవత్సరాలుగా ఏర్పడుతున్న డ్రైనేజీ లైన్ల సమస్యను ఎన్నో నెలల క్రితం ఎస్టిమేషన్ వేయించిన పనులు ప్రారంభించేందుకు పలుమార్లు టెండర్ క్యాన్సిల్ కావడంతో మళ్లీ స్వయంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి, జీఎం శ్రీనివాస్ రెడ్డితో సమస్య గురించి వివరించడంతో మళ్లీ టెండర్ వేయించి పనులు ప్రారంభించడం ఎన్నో రోజులనుంచిన్న సమస్య పరిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా కాలనీలో పెండింగ్లో సీ.సీ రోడ్డు, ఇతర సమస్యలను తొందర్లోనే దశలవారీగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి, రుక్మా రెడ్డి, జట్ల మహేష్, పి.కొండల్ వెంకటరామి రెడ్డి, మేకల రమణ రెడ్డి, ప్రముక రెడ్డి, శ్రీనివాస్, సోమ్ రెడ్డి, రంగ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. హెచ్ ఎండిఏ సహకారం తీసుకొని, మురుగు నీటి మళ్లిం పు, చెరువు చుట్టూ బండ్, గుర్రపు డెక్క తొలగింపు, బోటింగ్ తదితర అభివృద్ధి పనులు కోసం ప్రణాళిక రూపొందించాలని కార్పొరేటర్ కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ...హెచ్ ఎండిఏ కమిషనర్ తో సైతం చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్‌లోని ఉచిత హోమియోపతి వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువారం వార్డ్ ఆఫీస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో దోస్తు సహాయ కేంద్రం ఏర్పాటు





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను కాలేజీలో ఏర్పాటు చేసిన దోస్తు సహాయ కేంద్రాన్ని సందర్శించి పరిష్కరించు కోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు సూచించారు. ఈ కేంద్రం ఉదయం పదిన్నర గంటలకు సాయంత్రం నాలుగున్నర వరకు పనిచేస్తుందని తెలిపారు. దోస్త్ సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్. బి. నరసింహ 9948985954, టెక్నికల్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ 9666338001 ను సంప్రదించాలని వివరించారు.




మౌలాలి కమాన్ సమీపంలోని ప్రధాన రహదారిలో ఇటీవల సీసీ రోడ్డు పనులను చేపట్టారు. ఈ పనులను గురు వారం జీహెచ్ఎంసీ ఏఈ శ్రీకాంత్, బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌలీకర్ శైలేందర్, ఇబ్రహీం తదితరులు పరిశీలించారు.
–మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

# 2025లో విటి మార్కెట్స్ ఇప్పటివరకు అత్యంత బలమైన ట్రేడింగ్ నెలను అందించాయి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ గ్లోబల్ మల్టీ–అసెట్ బ్రోకర్ అయిన విటి మార్కెట్స్ తన బలమైన నెలవారీ ట్రేడింగ్ పరిమాణాన్ని నమోదు చేసింది.ఏప్రిల్ 2025 లో 720 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ మైలురాయి విటి మార్కెట్స్ యొక్క వేగవంతమైన వృద్ధి పథం, ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. విటి మార్కెట్స్ తన 10 వ వార్షికోత్సవంలోకి కొత్త ఆశయం, పెరిగిన క్లయింట్ ఫోకస్‌తో ప్రవేశిస్తున్నందున ఇది పరివర్తనాత్మక సంవత్సరానికి టోన్ ను సెట్ చేస్తుంది.ఏప్రిల్ 22, 2025 న అధికారికంగా ప్రకటించిన విటి మార్కెట్స్ యొక్క 10 వ వార్షికోత్సవ ప్రణాళికలను ఆవిష్కరించడంతో ఈ ట్రేడింగ్ రికార్డు సరిపోలుతుంది. వేగవంతమైన వృద్ధి, ప్రపంచ ప్రభావానికి ఒక దశాబ్దాన్ని సూచిస్తూ, ఏడాది పాటు జరిగే ఈ వేడుకలో మా గ్లోబల్ కమ్యూనిటీతో ప్రత్యేక ప్రమోషన్లు, ఆఫర్లు, నిమగ్నత కార్యకలాపాలు ఉంటాయి. ఆగ్నేయాసియా, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాలలో విటి మార్కెట్స్ విపరీతమైన వృద్ధిని చూస్తున్నాయి. రోజువారీ క్రియాశీల వినియోగదారులలో 20% పెరుగుదలతో. ప్లాట్‌ఫామ్ యొక్క బహుభాషా మద్దతు, సాంస్కృతికంగా స్థానికీకరించిన అవుట్‌రీచ్ వ్యూహాలు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో దాని ప్రాముఖ్యతను మరింత లోతుగా పెంచాయి. అయితే లోతైన లిక్విడిటీ పూల్స్, అల్ట్రా–లో–లేటెన్సీ ట్రేడ్ ఎగ్జిక్యూషన్ కారణంగా సంస్థాగత పరిమాణాలు కూడా పెరిగాయి.మా క్లయింట్లు, భాగస్వాములతో ఈ మైలురాయిని పంచుకోవడం ముఖ్యంగా అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే ఇది కేవలం సంఖ్యలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది మా ప్లాట్‌ఫామ్ వెనుక ఉన్న బలం, మా వృద్ధిని నడిపించే ఆవిష్కరణ, విటి మార్కెట్స్‌లో ట్రేడింగ్ కమ్యూనిటీ కొనసాగిస్తున్న నమ్మకానికి ప్రతిబింబం అని అన్నారు. మేము దీనిని ఒక వేడుకగా, బాధ్యతగా చూస్తాము. విటి మార్కెట్స్ తన సాంకేతిక సామర్థ్యాలు, మౌలిక సదుపాయాలు, గ్లోబల్ క్లయింట్ నిమగ్నతను అభివృద్ధి చేస్తున్నప్పుడు, కంపెనీ కొత్త పునాదిని విచ్ఛిన్నం చేయడానికి, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్రపంచంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడానికి ఎదురు చూస్తుంది.

## మే–పూలు



సికింద్రాబాద్‌లోని కుమ్మరగూడలో తులసీ గౌడ్ ప్రాంగణంలో మే–పూలు ప్రతియేడులాగానే వికసించి శోభతో కనువిందుచేస్తున్నాయి–
ముషీరాబాద్,మేజర్‌న్యూస్

సూర్య

శుక్రవారం 16 మే 2025

# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## ◆రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 15):** కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సంబంధిత అధికారులకు సూచించారు. కొడంగల్ లో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తుండటంతో ప్రస్తుతం కొనగుతున్న 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా సామర్థ్యాన్ని పెంచుతూ చేపడుతున్న పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి రోజువారీగా వస్తున్న రోగుల వివరాలు, ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల సంఖ్య పై ప్రధాన కార్యదర్శి వైద్యాధికారులతో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి విద్యార్థినిలు, సిబ్బంది వివరాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం హరే రామ, హరే కృష్ణ సంస్థ ద్వారా కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు అల్పాహార సరఫరా చేస్తున్న కిచెన్ షెడ్ ను పరిశీలించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణ రావుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ పద్మ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర ప్రియ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ బీ.విజయ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణం

- దుర్గమ్మ ఆలయం వద్ద గావురంగం, బలిగంప ఊరేగింపు
- పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు, భక్తులు
- ఆకట్టుకున్న భవిష్యవాణి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 15) :** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామంలో శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ దుర్గమ్మ ఆలయం వద్ద గావురంగం నిర్వహించగా ఆలయ పూజారి కార్తీక్ భవిష్యవాణి వినిపించి బలిగంప ఊరేగింపును చేపట్టారు. ఈ ఉత్సవంలో భారీ ఎత్తున గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎన్.నర్సింహా రెడ్డి, కార్యవర్గ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం కొనుగోలు సమయంలో జాగ్రత్తలు - సూచనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,15):**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌరసరఫరాల శాఖ రైతులకు ధాన్యం కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించింది. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్. సుగుణ భాయి ప్రత్యేక సూచనలు చేస్తూ, కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకెళ్లే ముందు ధాన్యంలో తేమ శాతం 17% కంటే తక్కువగా ఉండటం, ధాన్యంలో తాలు లేకుండా శుభ్రంగా ఉండటం చాలా అవసరం అని తెలిపారు. అదే విధంగా గోనె సంచులు సరిపడా సిద్ధం చేసుకోవాలని కూడా సూచించారు.కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ బరువు యంత్రం ద్వారా బస్తాకు సరిపడా తూకం వేసుకోవడం, ధాన్యం తరలింపుకు కావాల్సిన ఏర్పాట్లు ఉండటం రైతులు తప్పకుండా చూసుకోవాలని చెప్పారు. కొనుగోలు సమయంలో ఏవైనా అవకతవకలు ఎదురైతే వెంటనే పౌరసరఫరాల శాఖకు ఫిర్యాదు చేయాలని, రైతుల హితాన్ని రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మేనేజర్ పేర్కొన్నారు.అదనంగా, ధాన్యం కొనుగోలు అయిన 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడానికి ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి కావడంతో దీన్ని తగిన జాగ్రత్తగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.రైతులకు అవసరమైతే, కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఓ/ఏఓ) ద్వారా సహాయం అందుతుందని కూడా ఆమె వివరించారు.



## పడకేసిన పారిశుధ్యం....

**దోమ, మేజర్ న్యూస్ (మే 14):** దోమ మండల పరిధిలోని గుండాల గ్రామపంచాయతిలో పారిశుధ్యం పడకేసింది.గ్రామాల్లో పాలన పూర్తిగా గాడి తప్పడంతో గ్రామంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో గత వారం రోజుల నుండి చెత్త సేకరణ జరగడం లేదని,తద్వారా చెత్తతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.కాబట్టి అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



**యాలాల మేజర్ (మే15)** పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి యజమానులకు అప్పగిస్తామని ఎస్ఐ గిరి తెలిపారు.వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోయిన్ మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి స్వాధీనం చేసుకున్నామన్నారు.బుధవారం యజమానులకు యాలాల్ గ్రామానికి చెందిన భాస్కర్ చారి హాజీపూర్ గ్రామానికి చెందిన రాములమ్మ రాజీవ్ గృహకల్ప కు చెందిన ఫిరోజ్ సెల్‌ఫోన్‌లు అప్పగించామన్నారు.ఎవరైనా సెల్‌ఫోన్ పోతే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

## సీనియర్ సిటిజన్ నర్సింగ్ రావు సమస్యను పరిష్కరించాలి

◆మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మానవ హక్కుల కమిషన్ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,15):** తన భార్య, కుమారులు వేధింపులకు గురిచేశారని, బలవంతంగా ఇంటి నుంచి వెళ్లగొట్టారని, వ్యక్తిగత వస్తువులు మరియు అద్దె ఆదాయాన్ని ఇవ్వలేదని ఆరోపిస్తూ, సీనియర్ సిటిజన్ షార్వాలే నర్సింగ్ రావు చేసిన ఫిర్యాదును తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో, "తల్లిదండ్రుల నిర్వహణ మరియు సంక్షేమం చట్టం %-% 2007" ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి తగిన పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌కు కమిషన్ ఆదేశించింది. తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను 2025 జూన్ 30వ తేదీలోపు మానవ హక్కుల కమిషన్‌కు సమర్పించాలని కలెక్టర్ గౌతంను ఆదేశించింది.

## ఆఫరేషన్ మిర్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 15)**



కొడంగల్ మండలంలోని రావుల్ పల్లి గ్రామంలో గురువారం ఆఫరేషన్ మిర్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, జోగిని వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో చైతన్యమై ప్రభుత్వ పథకాల సద్వినియోగంతో అభివృద్ధి చెందాలన్నారు. సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ ఆడ పిల్లలను బాగా చదివించాలని, భారం అనుకోకుండ, బాధ్యతగా చూడలన్నారు. చిన్న వయస్సులో పెళ్లిలు చేయరాదని, ఆడ పిల్లలు చదువుకుంటే కుటుంబం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు హన్మంతు, యాదయ్య, సంస్థ కో-ఆర్డినేటర్ లు, వివిధ గ్రామాల హెల్త్ వర్కర్స్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలు మీరు వేశారు...అభివృద్ధి మేము చేశాము

▶▶ సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే గొప్ప నిర్ణయం ▶▶ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే సబితమ్మ విమర్శలు: దేప భాస్కర్ రెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 15):గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఓట్ల కోసం శిలాఫలకాలు వేసారే తప్ప ఎక్కడ అభివృద్ధి చేయలేదని, శిలాఫలకాలు మీరు వేస్తే అభివృద్ధి మేము చేశామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం, మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సారథ్యంలోని సాధ్యమని తెలిపారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 14న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం చేతగాని తనంతో ఎన్నికలు నిర్వహించడం లేదని దమ్ముంటే ఎన్నికలు నిర్వహించాలని మాట్లాడడం పద్ధతిగా లేదన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఎన్ని చెక్కులను పంపిణీ చేశారు చెప్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత 15 నెలలోనే వందలాది చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి ఎంతోమందికి నైపుణ్యాలు నేర్పించడానికి కృషి చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేసిందన్నారు. సబ్సిడీ గ్యాస్ రూ. 500 కి ఇస్తుందన్నారు. జీరో కరెంట్ బిల్లు జారి చేస్తుందనన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుంది అన్నారు. 42% బిసి డిక్లరేషన్ చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం భారతదేశ చరిత్రలోనే గొప్ప నిర్ణయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వం ఇంత చేస్తున్నా ఏమి చేస్తలేదని చెప్పడం సబితా రెడ్డి అవకాశవాదం అన్నారు. ఏమి చేయడం లేదంటే చర్చకు రావాలన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో దశలవారీగా కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపడుతుందన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్.కె.పురం ,సరూర్నగర్ మహేశ్వరం, కందుకూరు బాలాపూర్ మండల పరిధిలో ఉన్న సుమారు 500 శిలాఫలకాలు వేశారన్నారు. అవి ఎక్కడ అక్కడే ఉన్నాయన్నారు దీనికి ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో మా చెక్కులను ఇస్తూ మమ్ముల్ని విమర్శిస్తారా ప్రజాక్షేత్రంలో తిరగబోనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ జహంగీర్, బుడుమాల యాదగిరి, కెంచె లక్ష్మీనారాయణ, నవీన్ గౌడ్, రవి, అబ్దుల్ రవూఫ్, నవాజ్, తయ్యబ్ దయాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలను అవమానపర్చిన ప్రభుత్వం

–తెలంగాణ ఆడబిడ్డలతో కాలు కడిగిస్తారా –మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కావ్యకృష్ణగౌడ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 15) : వీరవనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్యకృష్ణగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.... అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం బాధాకరమన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. విదేశీ అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బేషరత్గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

# రైతు కష్టాలపై దృష్టి పెట్టండి : బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (మే 15): ఎంతో కష్టపడి పండించిన దాన్యాన్ని కొనే దిక్కులేక మార్కెట్లో ఎదిరిచూస్తున్న రైతులకు అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన దాన్యం తడిసి ముద్దవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం షాద్నగర్ మార్కెట్ యార్డులో తడిసిన వరి దాన్యాన్ని సందర్శించి రైతులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్కు వస్తే కొనేవారు ఉండటం లేదన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ చూపి మార్కెట్లో తడిసిన దాన్యంతో పాటు పొడి దాన్యాన్ని అదికారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రైతులు ఆరుగాలం పండించిన పంట అమ్ముకుంటే కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చే ప్రకటనలకు వాస్తవ పరిస్తితులు బిన్నంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ వరి దాన్యానికి రు.2300 మద్దతు ధర ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులను పట్టించుకోక పోతే భవిష్యత్లో తీవ్ర నష్టాలు తప్పవని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వంశీకృష్ణ, ప్యాట అశోక్, మల్చలం మురళి, మఠం రుషికేష్, భూషణ్, కురుమయ్య, ప్రశాంత్, పిట్టల సురేష్, రమేశ్, నర్సింహ్మా, శివవంకర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ రైతులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్



కందుకూరు, మేజర్న్యూస్ ( మే 15): ఫార్మా సిటీకి గత ప్రభుత్వం రైతుల నుండి భూమి సేకరించిన నేటికి భూములు కోల్పోయిన రైతులకు నేటికి ఇండ్ల స్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్ ప్రశ్నించారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతులకు ఎక రానికి 121 గజాలు ఇస్తామని గత ప్రభుత్వం చెప్పి ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు అందించడం జరిగిందన్నారు.కందుకూరు మండలంలోని మీర్ ఖాన్పేట్, ఆకులమైలారం,అన్నోజిగూడ,ముచ్చర్ల, సార్లరావులపల్లి, ముచ్చర్ల, సాయిరెడ్డి, యాచారం మండలంలోని మేడిపల్లి, తాటిపల్లి,కురిమిద్ద గ్రామాలలో వేలాది ఎకరాలు సేకరించిన నేటికి 121 గజాల ఇంటి స్థలం ఇవ్వక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మణికొండలో హైదరాబాద్ రిజన్ బిజ్ నెట్వర్క్స్...



మణికొండ మేజర్ న్యూస్ (మే 15)ః అన్ని రకాల వ్యాపారవేత్తలను ఒకేచోట చేర్చి వారు అందించే సేవలను విస్తృత పరచడమే లక్ష్యంగా హైదరాబాద్ రిజన్ బిజ్ నెట్వర్క్ మణికొండ బిజినెస్ చాప్టర్ ప్రీ లాంచింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ వ్యాపారవేత్త రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వ్యాపారాలు, సేవలు అందించే వారందరు ఒకేచోట చోరడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. బిజ్ నెట్వర్క్స్ ద్వారా పరిచయాలు పెరిగి, వ్యాపారభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ. డి. నారాయణస్వామి, ఆపరేషన్ డైరెక్టర్ సుధాకర్, మణికొండ చాప్టర్ ప్రాంచైజీ వెంకట్రెడ్డి, మణికొండ ప్రసిడెంట్ అశోక్బాబు, వైస్ ప్రసిడెంట్ శ్రీ లక్ష్మీరెడ్డి, సెక్రటరీ సంతోష్రెడ్డి, ట్రెజరనర్ రాధిఃరరావుల, డిజిటల్ మీడియా కన్వీనర్ కె.గణేష్రెడ్డి, కో అర్డినేటర్ టీమ్ పద్మబూషన్రావు, లావణ్య శ్రీధర్రెడ్డి, ప్రవీణ, ప్రియాంకశెట్టి రాజవర్ధన్రెడ్డి, భారతి, జీవన్కుమార్, రాజేందర్రెడ్డి, ఆపరేషన్ డైరె క్టర్ సుధాకర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు...





మణికొండ మేజర్ న్యూస్ (మే 15) ః సి.బి.ఎస్.ఈ ఫలితాలు విడుదల కావడంతో తెలంగాణలోని భాష్యం స్కూలు విద్యార్థులు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మణికొండ బ్రాంచ్ ప్రన్సిపల్ అర్చన సురేష్ నాయుడు మాట్లాడుతూ ఫలితాల్లో విద్యార్థి ఏ. సాయి నికితకి 500మార్కులకు గానూ 490మార్కులు, బి. లిఖిత్ మనోజ్ఞ 500 మార్కులకు గానూ 488మార్కులు సాధించి తమ సంస్థకు ప్రథమ స్థానాన్ని అందించాలరని ఆనందం వ్యక్తం చే శారు. అనంతరం డీన్ అర్చన ఠాకూర్, సీఈవో చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిని, విద్యార్థుల పట్టుదలను అభినందించారు. తల్లిదండ్రులు ఇలాగే ప్రోత్సహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుగా ఉత్తమంగా తీర్చి దిద్దే భాద్యత మాదని వారు గుర్తు చేశారు.

# గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం

★ఇంటి నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్



కందుకూరు, మేజర్న్యూస్(మే 15):నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంగా తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ అన్నారు. గురువారం కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామ పంచాయతీలోని ఎన్టీర్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజలో సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ముదిరాజ్తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...నివాసాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పథకం అండగా ఉంటుందని, ఆర్థిక స్థోమత లేని పేదలకు అండగా ఉంటుందన్నారు.ప్రజా పాలనలో సీఎం రేవంత్రెడ్డి నేతృత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు సవితశ్రీనివాస్లు సీఎం రేవంత్రెడ్డి,మహేశ్వరం నియెజకరర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల నాయకులు డిల్లీ కృష్ణ,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అధ్యక్షులు సుధాకర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలు సృజనాత్మకతను

# ప్రోత్సహించాలి

◆ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డన్న

◆ పరిశోధనల నుంచి మార్కెట్ వరకు మార్గదర్శనం




**వికారాబాద్, మేజర్ న్యూస్ ( మే 15):** విద్యా సంస్థలు సృజనాత్మకతను ప్రోత్సహించాలని ఫెడరేషన్ ఆఫ్ ఆసియన్ బయోటెక్ అసోసియేషన్స్ (ఎఫ్ఏబీఏ) ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్, ఏఎస్పీఐఆర్ఈ వ్యవస్థాపక డైరెక్టర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డన్న తెలిపారు. పరిశోధనల నుంచి మార్కెట్ వరకు భారత విద్యా వ్యవస్థలో ఔషధ ఆవిష్కరణకు మార్గదర్శనం చేశారు. వికారాబాద్‌లో ఉన్న శ్రీ సాయి డెంటల్ కళాశాల ప్రొఫెషనల్ విద్య ఆరంభంలోనే దంత విద్యార్థుల్లో పరిశోధన అభిరుచి పెంచే దిశగా ముందడుగు వేసింది. అందులో భాగంగా ఇటీవల ఎస్ఎస్సీడీఎస్ రీసెర్చ్ కమిటీ నిర్వహించిన 'పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించాలి' అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 'విద్యా సంస్థలలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ: హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఒక కేస్ స్టడీ' అనే అంశంపై మాట్లాడారు. భారతదేశం మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో శక్తివంతమైన సామర్థ్యం కలిగి ఉన్నా.. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ మార్కెట్‌లో మన వాటా కేవలం 0.64 శాతం (10 ట్రిలియన్ డాలర్లు, ప్రపంచ మార్కెట్‌లో 638 బిలియన్ డాలర్లు) మాత్రమేనన్నారు. తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం.. భారత ఔషధ పరిశ్రమ ఎక్కువగా జనరిక్ ఔషధాలు, బయోసిమిలర్‌లపై దృష్టి సారించడమేనన్నారు. ఇవి ఎక్కువ పరిమాణంలో ఉత్పత్తి అవుతాయి, కానీ విలువ తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పరిశ్రమలో ఆవిష్కరణ ఆధారిత ఔషధ అభివృద్ధి వైపు వ్యూహాత్మక మార్పు జరగాల్సిన అవసరం ఉందన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన కోవిడ్ వ్యాక్సిన్లు (కోవాగ్జిన్, జైకోవ్-డీ, జెమ్కోవాక్-ఓమ్), నూతన యాంటిబయాటిక్స్ (ఎక్సీబ్లైఫ్బీ), బయోలాజిక్స్, సీఏఆర్-టీ సెల్ థెరపీలు (ఇమ్యూనోయాక్ట్, లారస్ ల్యాబ్స్ ద్వారా అభివృద్ధి చేసినవి) ఉన్నయన్నారు. ఇవన్నీ భారత పరిశోధనా సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లోని ఏఎస్పీఐఆర్ఈ కార్యక్రమాన్ని ఔషధ ఆవిష్కరణకు ఆదర్శంగా ప్రస్తావించారు. దీని ద్వారా ఇప్పటివరకు సుమారు 80 స్టార్టప్‌లకు మద్దతు లభించిందని, అందులో 20 స్టార్టప్‌లు విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ద్వారా స్థాపించబడ్డాయని తెలిపారు. దీని కింద ఉన్న మూడు ప్రత్యేక ఇంక్యూబేషన్ సెంటర్ల ద్వారా ఆవిష్కర్తలకు ఆలోచన నుంచి మార్కెటింగ్ దశ వరకు విస్తృత మద్దతు లభిస్తుందన్నారు. ఇది ఔషధ అభివృద్ధిలో ఎదురయ్యే అనేక అవరోధాలను అధిగమించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యా వ్యవస్థలు అన్ని స్థాయిలలో విద్య, శిక్షణ నాణ్యతను మెరుగుపర్చాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగర్జున రెడ్డి మాట్లాడుతూ.... ముందస్తు ముందస్తు రోగ నిర్ధారణ కోసం ముందస్తు గాయాలలో బయాప్సీ కీలక ప్రాముఖ్యతను వివరించారు. ప్రాథమిక అంశాలను సమగ్రంగా అందించారు. ఇది చికిత్స ఫలితాలను గణనీయంగా మెరుగు పరుస్తుందన్నారు. బయోప్సీ ప్రారంభ దశలో రోగ నిర్ధారణకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ గండ్ల మాట్లాడుతూ....నేటి యుగంలో వ్యక్తిగత బ్రాండింగ్, సాఫ్ట్ స్కిల్స్ అనే అంశంపై మాట్లాడారు. ఎఫ్ఏబీఏ లక్ష్యం ఏమిటో వివరించారు. జీవ సాంకేతిక రంగంలో అభివృద్ధిని ప్రోత్సహించడం, స్టేక్‌హోల్డర్ల ఐక్యత, అంతర్జాతీయ సహకారంపై మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఎఓఏబీఏ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఇది 2020లో ప్రారంభించామని, జీవవిజ్ఞాన శాస్త్ర విద్యార్థులను సాధికారత పరచడం లక్ష్యంగా ఏర్పడిందని తెలిపారు. బ్రాండ్ ఐడెంటిటీ, కమ్యూనికేషన్ నైపుణ్యం, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్, డిజిటల్ ప్రెజెన్స్ మొదలైన అంశాలను గణాంకాలతో వివరించారు. సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతను తెలిపారు. వీటిని ఆయన 'హిడెన్ క్లినిక్ సూపర్ పవర్స్' అని చెప్పారు. చివర్లో విద్యార్థులను చురుకుగా పాల్గొనేలా ఎస్డబ్ల్యూఓటీ విశ్లేషణ, ఎలివేటర్ పిచ్ వంటి ఇంటరాక్టివ్ కార్యకలాపాలు నిర్వహించారు. ఇవి అర్థవంతమైన చర్చలకు దారితీశాయి. ఈ కార్యక్రమం ఎస్ఎస్సీడీఎస్ రీసెర్చ్ కమిటీ, ఎఫ్ఏబీఏ మధ్య ఫలదాయకమైన సహకారాన్ని ప్రతిబింబించింది.

## నిరుపేదలకు అందని ద్రాక్షాల... మారిన ఇందిరమ్మ ఇండ్లు

◆ కాంగ్రెస్ నేతలకే ఇందిరమ్మ ఇండ్లు అంటున్న కాంగ్రెస్ బడా నేతలు

◆ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు విక్కీ నాయక్




**చౌడాపూర్,మేజర్ న్యూస్ (మే 15 ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తోందని చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు విక్కీ నాయక్ ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ నాయకులను విమర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతలు,ఇందిరమ్మ కమిటి సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలకే ఇస్తామంటూ అర్హులైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని అన్నారు.అధికారులు కూడా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా పేర్లను సిఫార్సు చేస్తు,కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు చెప్తే వారి అనుచరులకే ఇదివరకే ఇండ్లు ఉన్న లబ్దిదారులను పథకానికి అర్హులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు.అర్హులకు అన్యాయం చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను గుర్తించకుండా...అన్యాయానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.అధికారులైన గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారికి సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఇందులో ఏదైనా అవకతవకలకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ నుంచి ఆందోళనలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు.

## త్వరలో బీజేపీ పరిగి పట్టణ నూతన కార్యవర్గం ఏర్పాటు ....

◆ పరిగి పట్టణ బీజేపీ అధ్యక్షుడు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి...



**పరిగి. మేజర్ న్యూస్ (మే 15).** ల బీజేపీ పరిగి పట్టణ కార్యవర్గాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలోని రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరి సమన్వయంతో కార్యవర్గం ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సారి మహిళలకు మరియు యువకులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పాత, కొత్త తరం నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించడం జరుగుతుందని తద్వారా ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మున్సిపల్ సమస్యలను పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ నరేంద్రమోడి నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా రాజీలేని పాలన చేస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో పరిగి మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగురవేసే దిశగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. .

## ప్రతి రైతును ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది......

### ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తాం.....

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ......



రైతులతో మాట్లాడుతున్న సిఎస్ రామకృష్ణ రావు.

**పరిగి, మేజర్ న్యూస్ (మే 15)** రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పర్యటనలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ లో డీసీఎంఎస్ ద్వారా చేపడుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ల తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేపట్టాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాడిపత్రిలు, గోనె సంచులు, మంచి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వరి కొనుగోలు చేసిన రైతులకు సమయానుకూలంగా రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లించాడు తో పాటు, రైతులు సన్న రకం వారిని పండించి ప్రభుత్వం అందించే రూ.500 రూపాయల బోనస్ ను కూడా పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. ప్రధాన కార్యదర్శి పర్యటనలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిసీ ఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి సారంగపాణి, తహసిల్దార్ ఆనంద్ రావు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ బాలేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలకు రాజకీయ పార్టీల రంగు

## కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య గొడవ





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే15): ప్రభుత్వ పథకాలకు రాజకీయ పార్టీ రంగు పూసుకుంటుంది. గురువారం మహేశ్వరం మండల పరిషత్ సమావేశంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంఫిణీ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవ జరిగింది. కళ్యాణ లక్ష్మీ చెక్కల పంఫిణి కార్యక్రమానికి వస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఫోటోతో కూడిన ఫెక్సీని ఎంపిడివో కార్యాలయం ముందు ఏర్రాటే చేయడంతో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ కార్యక్రమానికి పార్టీ ఫెక్సీ ఎందుకు ఉంచారని నిలదీశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాలను కట్టారు. సబితాఇంద్రారెడ్డి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఫెక్సీని చింపివేశారు. రెండు పార్టీల మధ్య ఉద్రిత్త ఏర్పడింది. పోలీసులు కల్పించుకుని రెండు పార్టీల నాయకులను అక్కడి నుండి పంపించారు.దీంతో గొడవ సద్దుమణిగింది.

# రైతుకు సహకారం అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 15) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన గ్రామానికి చెందిన పట్నం సదానందం చెందిన రెండు ఎద్దులు పిడుగుపాటుకు మృతి చెందాయి. రైతుకు తీరని నష్టం వాటిల్లడంతో మానవత్వంతో కొందరు దాతలు తోచినంత సహాయం,సహాకారం అందించారు. చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు. అదేవిధంగా మరికొంతమంది గూగుల్ పే, ఫోన్‌పే ద్వారా తమవంతు సహాకారంగా రైతు సదానందంకు అందించారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని మాజీ సర్పంచ్ దవాల్గారి గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు కోరారు.

# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు

### -అమ్మా నాన్నలకు సేవ చేయడంతో జన్మ సార్ధకం

### -పాదపూజ విద్యార్థులలో దివ్యానుభూతి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 15) సమాజంలో తల్లితండ్రులే ప్రత్యక్ష దైవాలని, అమ్మా నాన్నలకు సేవ చేయడం మానవ జన్మకు సార్ధకమని లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము చెప్పారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని వివేక విద్యా భారతి పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్ వారి సౌజన్యంతో వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ, మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శిబిరంలో 250 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పాదపూజ కార్యక్రమం దివ్యానుభూతి గా నిలిచి పోతుందని పేర్కొన్నారు. పాదపూజతో విద్యార్థులకు భవిష్యత్తులో తల్లిదండ్రులపై బాధ్యత, ఆప్యాయత పెరుగుతుందని వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి, సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి, సాయిరాం ఆప్టికల్ అధినేత శ్వేత, మహేశ్వరం ఉన్నత పాఠశాల హెచ్ఎం శంకర్, శృతిలయ కల్చరల్ అకాడమీ డైరెక్టర్ చిత్తరంజన్ దాస్, యోగ గురువులు ఆచార్య రమేష్ గురూజీ, ఉమాపతి, వివేక విద్యా భారతి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్, శ్రీనివాసులు, వందేమాతరం వాలంటీర్లు శ్రీశైలం, వసంత, కవిత, శ్యామల, నాగార్జున, దీపక్, గోపి, జంగయ్య, అనిత, పల్లవి, ఉదయ్ కుమార్, అశోక్, సాయి చరణ్, రాహుల్, జాఫర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మిక సమ్మె విజయవంతం చేయాలి




శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 15) : మధ్యాహ్న భోజన కార్మికులు 20 న జరిగే దేశ వ్యాపిత సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న, జిల్లా అధ్యక్షురాలు అలివేలు, సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చింది ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారు. 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్‌లుగా చేశారు. ఈ నాలుగు కోడులను రద్దు చేయాలని వారు అన్నారు. అదే రకంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు సరైన సమయంలో అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు అప్పులు చేయకుండా ప్రభుత్వమే వంట సరుకులను ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. ప్రతి మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. లేదంటే మధ్యాహ్నం భోజన కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా పోరాటాలు తప్పని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు డబికార్ గణేష్, ఆ సంఘం నాయకులు సుధాకర్, వసంత, నీలమ్మ, వెంకటమ్మ, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించాలని ఎంపీకి వినతి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే15) పట్టణంలోని జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి భూ బాధితుల వినతిపత్రం అందజేశారు.ఆమనగల్ ,మాడుగుల ప్రధాన రహదారిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ బాధితులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని గురువారం ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో నగరంలోని ఎంపీ నివాసంలో బాధితులు కలిసి కళాశాల భూమికి హక్కు కలిగిన తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించి బాధిత కుటుంబాలకు, విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి అందించిన వారిలో భూ బాధితులు లండం చిన్న జంగయ్య, యాదయ్య, మల్లేష్, గిరి, తదితరులు వినతిని అందించారు.

# నకిలీ వీసాలు తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు

### ఇద్దరిని అరెస్టు చేసిన శంషాబాద్ పోలీసులు





శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 15) : విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకులను నమ్మించి వర్క్ వీసాకు బదులుగా విసిటింగ్ విసాలు ఇప్పించి మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు శంషాబాద్ పోలీసులు. ఐదుమంది నిందితులను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అమాయకులకు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని 5 మంది వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన సత్యనారాయణ, చిలుకూరి బాలాజీ, అన్నమయ్య జిల్లా కు చెందిన సుంకర శివకుమార్, కడపకు చెందిన గోపాల్, హైదరాబాద్ కు చెందిన అంజిలు కలిసి కొంతమంది అమాయకులకు వర్క్ వీసాకు బదులుగా విసిటింగ్ వీసాలు ఇచ్చి గల్ఫ్ దేశాలకు పంపించేందుకు ప్రయ త్నిం చారు. అయితే విషయం తెలు సుకున్న శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులకు గుర్తించారు. ఐదు మంది నిందితుల్లో ముగ్గురు పరారీలో ఉండగా ఇద్దరు పోలీసులకు చిక్కారు. సుంకర శివకుమార్, చిలుకూరి బాలాజీలను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితులు అమాయకులకు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వర్క్ వీసాకు బదులుగా విసిటింగ్ వీసాలు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. దీంతో నిందితుల వద్ద 14 వీసాలు, 14 పాస్ పోర్ట్ లు, 7 సెల్ ఫోన్ లు, 16 ఫ్లైట్ టికెట్ లు, రెండు స్టాలు, స్టాప్ ప్యాడ్, ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడ్డ ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

◆ రైతులు సద్వినియోగం చేసుకోవాలి:పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

◆ తాండూర్ వ్యవసాయ క్షేత్రం ప్రధాన శాస్త్రవేత్త డా. కె. పరిమళ



**యాలాల మేజర్ న్యూస్:(మే 15)**

మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో వానాకాలం పంటల సీజన్‌కు అనుసంధానంగా రైతులకు అవసరమైన ముఖ్యమైన యాజమాన్య చర్యలపై శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పాల్గొని, రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలనే ఆవశ్యకతను విశదీకరించారు. డా. కె. పరిమళ,ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ, రసాయనాల అధిక వాడకంతో నేల ఆరోగ్యం దెబ్బతింటుందని,అలాగే పురుగుల మందుల వలన మిత్ర పురుగులు వానపాములు వంటి జీవులు నశించిపోతున్నాయని తెలిపారు. పంట మార్పిడి విధానం ద్వారా మట్టికి సారం పెరగడం,తెగుళ్లు,పురుగుల జీవచక్రాలు విచ్ఛిన్నం కావడం వల్ల వాటి ప్రభావం తగ్గుతుందని వివరించారు. విత్తనాలు,ఎరువులు కొనుగోలు సమయంలో రసీదులు తీసుకోవడం భద్రపరచుకోవడం వల్ల నష్టపరిహారం పొందే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. డా. కె. శేఖర్ మాట్లాడుతూ,భూసారాన్ని పరిరక్షించడం కోసం మట్టి పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలన్నారు. చౌడు నెలల్లో జీలుగ విత్తనాలు వెదజల్లితే, పూత సమయంలో కలియదున్నడం ద్వారా మట్టికి సారం పెరుగుతుందని చెప్పారు. అలాగే,యూరియా అధికంగా వాడడం వలన పంటల్లో చీడపీడలు పెరిగి, ఖర్చు భారం పెరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలికంగా యూరియా వాడకం ఉత్పాదకతను తగ్గిస్తుందని, తగ్గించి వాడటం వలన సాగు ఖర్చు తగ్గుతుందని వివరించారు. పచ్చిరొట్ట పంటలు అయిన జనుము, జీలుగలు వెదజల్లిన తర్వాత వరి సాగులో నత్రజని ఎరువులను 25 శాతం తగ్గించాలని సూచించారు. అలాగే, వరిలో నేరుగా వెదజల్లే పద్ధతులు తడి-పొడి పద్ధతుల వలన నీటి వినియోగం తగ్గి ఖర్చు సమయం ఆదా అవుతాయని వివరించారు. వేసవిలో దుక్కులు వేసుకోవడం,నారు మడుల్లోనే గుళికలు వాడటం ద్వారా మొగిపురుగు నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్వేత మాట్లాడుతూ,రైతులు విత్తనాలు రసాయనాలు కొనుగోలు చేసినపుడు వాణిజ్య దుకాణాల నుంచి పూర్తిస్థాయి రసీదులు తీసుకోవాలని,వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, యాంత్రీకరణ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి కూడా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. శివ దుర్గ ప్రసాద్ గారు, పశువైద్యాధికారి,యాలాల క్లస్టర్ గ్రామాల రైతులు,గ్రామ ప్రతినిధులు, పత్రికామిత్రులు, విస్తరణ అధికారులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# సి సి ఐ కర్మాగారాన్ని తనిఖీ

◆కాలుష్యం వస్తుందని గ్రామస్థుల ఫిర్యాదు

◆లోక యుక్త డైరెక్టర్ ఇన్విస్టిగేషన్ అధికారి డాక్టర్ తిరుపతి వెంకట్రావు

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 15**

తాండూరు మండల పరిధిలోని కరణ్ కోటు గ్రామ చివరలో వెలిసిన సిసిఐ కర్మాగారం ను డాక్టర్ తిరుపతి వెంకట్రావు లోక యుక్త డైరెక్టర్ ఇన్విస్టిగేషన్ అధికారి తెలంగాణ గురువారం తనిఖీలు నిర్వహించారు కంపెనీలోని వివిధ ప్రాంతాలను పరిశీలించి కంపెనీ నుండి వేద జల్లుతున్న డస్ట్ నుండి గ్రామంలోని ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో లోక యుక్తకు సంప్రదించడంతో నేడు కంపెనీని తనిఖీ చేయడం జరిగిందని పేర్కొన్నారు సిమెంట్ కర్మాగారంపై గురువారం కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు, మైనింగ్, రెవెన్యూ , వ్యవసాయ, అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ 2017 సంవత్సరంలో ఎం యమంత్ కుమార్ అనే వ్యక్తి సిమెంట్ కర్మాగారం నుండి వచ్చే వివిధ పదార్థాల వలన గ్రామస్తులు అనారోగ్యం పాలై మరణిస్తున్నట్లు ఫిర్యాదు చేయడంతో పలుమార్లు కంపెనీని తనిఖీ చేయడం జరిగిందని అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగానే మరణించిన వారికి అనారోగ్యం పాలు అయిన నష్టపరిహారం అందే విధంగా లోకయుక్త చూస్తుందని పేర్కొన్నారు శశి కంపెనీ యజమాన్యంతో మాట్లాడుతూ కంపెనీలు వచ్చే వ్యర్థ వాయువుతో గ్రామంలోని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వారిని అడగగా మేము మా కంపెనీ ని ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా నీ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు అనంతరం కరణ్ కో టు గ్రామపంచాయతీలో ప్రజలతో వారి యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు కొంతమంది రైతులు మా పంట నష్టపోవడమే కాకుండా నష్టపరిహారం అందించడం లేదని వాపోయారు గ్రామంలో ఇప్పటివరకు ఒక 20 మంది వరకు అనారోగ్యం పాల మృతి చెందినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తారా సింగ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపి, వ్యవసాయ అధికారి కొమరయ్య, మైనింగ్ ఏజీఎం నాగరాజ్, విజయ్ కుమార్, లోకయుక్త సహాయక అధికారి ఇస్మాయిల్, లోకయుక్త ఎస్ఐ ఏవి చారి, కరెంటు ఎస్పై విట్టల్ రెడ్డి గ్రామస్తులు హేమంత్ కుమార్, పి సి బి సిద్ధార్థ, చేసేయ్ కంపెనీ ఏజీఎం ప్రభాహారం, రమేష్ కుమార్ పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

◆మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 15)**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్. ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదల కుటుంబాలకు చెందిన ప్రతి ఒక్క పేద కుటుంబ ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విష్ణు నాయక్, శ్రీనివాస్ నాయక్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే ఐజేయూ కుల్కచర్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 15)**



ఎన్నికైన నూతన కార్యవర్గం

కుల్కచర్ల మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పాండు(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్(నవ తెలంగాణ)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో టియూడబ్ల్యూజే (ఐజేయూ) పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు టి.శివ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు ఉపాధ్యక్షుడిగా రమేష్ (మన తెలంగాణ), గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా జి.గణేష్ (ప్రజాదర్బార్), కార్యదర్శులుగా నర్సింహులు (వార్త), అరవింద్ (జనం సాక్షి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు వినోద్ కుమార్, రాఘవేంద్ర చారి, రవి పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కల్యాణం....

**తాండూరు రూరల్ ,మేజర్ న్యూస్ (మే 15 ) :**

తాండూరు మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో వెలిసిన వీరభద్రేశ్వర దేవాలయంలో గురువారం శివపార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాలుగు గంటల సమయంలో ఊరేగింపు పల్లకి సేవను నిర్వహించారు. ఉదయం7 గంటల 30 నిమిషాలకు అగ్నిగుండాల మహోత్సవం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1 గంటకు వేదమంత్రాల సాక్షిగా ఉమా మహేశ్వరుల కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో విజయ్ కుమార్ విజయలక్ష్మి దంపతులు కాగా, శ్రీనివాసరెడ్డి యశోదా దంపతులు కళ్యాణోత్సవములో పాల్గొన్నారు. వేదమంత్రాలు ప్రత్యేక పూజల మధ్య సాగిన ఈ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ జాతర ఉత్సవాలలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు

### ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు అయ్యే విధంగా

# అధికారులు పని చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వారికి అందాలి
- ఒక్క శాతం ఉన్న ఉద్యోగులుగా మనం 99 శాతం ఉన్న ప్రజలకు సమర్థవంతంగా పనిచేసి మెరుగైన సేవలు అందించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే 15 ):**

ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు అయ్యే విధంగా అధికారులు పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ శాఖల పనితీరు, చేపట్టాల్సిన వివిధ అంశాలపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వారికి అందేలా అధికారులు పనిచేయాలన్నారు. ఒక్క శాతం ఉన్న ఉద్యోగులుగా మనం 99 శాతం ఉన్న ప్రజలకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. రైతులు సన్న రకం బియ్యాన్ని పండించే విధంగా ప్రోత్సహించాలని తెలుపుతూ, సన్న బియ్యం పండించే వారికి అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో పాటు అన్ని కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందించే లక్ష్యంగా చౌక ధర దుకాణంల ద్వారా సన్న బియ్యాన్ని ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. రాజీవ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఉపాధి కలిగేలా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ పథకం వివరాలను ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అదే విధంగా విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొంచేవిధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పారిశుధ్య వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ కార్యదర్శి అధికారులకు సూచించారు. ప్రభుత్వం రెవిన్యూ సమస్యలు పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా వెసులుబాటు కల్పించిందని, ప్రజల సమస్యల పరిష్కార దిశగా అధికారులు అంకితభావంతో పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ద



## త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగయాత్ర

- 17న ట్యాంక్‌బండ్‌పై “మనం సైతం - దేశం కోసం” కార్యక్రమం



మాట్లాతున్న రాష్ట్ర నాయకులు గౌతం రావు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 15):**

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులపై భారత త్రివిధ దళాలు ప్రదర్శించిన శౌర్యానికి గుర్తుగా మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో తిరంగయాత్ర నిర్వహించనున్నారు. ఈ నెల 17వ తేదీ (శనివారం) సాయంత్రం 5 గంటలకు ట్యాంక్‌బండ్ వద్ద “మనం సైతం – దేశం కోసం” నినాదంతో యాత్ర ప్రారంభమవుతుంది. అంబేద్కర్ విగ్రహం నుంచి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ కొనసాగనుంది.ఈ సందర్భంగా తూంకుంట బీజేపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గౌతం రావు హాజరయ్యారు. ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడులతో దేశ భద్రతకు గట్టి హామీ ఇచ్చారు. వీర జవాన్లకు మద్దతుగా ప్రజలంతా యాత్రలో పాల్గొనాలి” అని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా కోరుకమిటి సభ్యులు, వివిధ మండలాల, మున్సిపాలిటీల, కార్పొరేషన్ల అధ్యక్షులు పాల్గొన్నారు. దేశభక్తి జ్వాలలు రగిలించాలి జమ్మూకాశ్మీర్‌లో పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడులకు భారత సైన్యం ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా గట్టి బదులు ఇచ్చినట్టు నేతలు పేర్కొన్నారు. త్రివిధ దళాల శౌర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.

***ప్రజలు భారీగా హాజరుకావాలి***

కుల, మత, రాజకీయాలకు అతీతంగా దేశ భద్రతకు మద్దతుగా ప్రతి పౌరుడు పాల్గొనాలని, “భారత్ మాతా కీ జై”, “జై జవాన్, జై హింద్” నినాదాలతో దేశభక్తి సందేశం విస్తరించాలని నేతలు పిలుపునిచ్చారు.



పాల్గొన్న పార్టీ నాయకులు

### శుక్రవారం 16 మే 2025

## అల్వాల్ ఐటీఐలో 17న జాబ్‌మేళా

- వెల్డింగ్, ఫిట్టింగ్, గ్రైండింగ్ విభాగాల్లో ఉద్యోగావకాశాలు



జిల్లా ఉపాది కల్పన అధికారిణి యం.రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ మే,15):**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అల్వాల్ గవర్నమెంట్ ఐటీఐ (లోతుకుంట, సిద్దిపేట రోడ్)లో ఈ నెల 17న మేగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా కొనసాగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి యం.రాధిక వెల్లడించారు.

వై.ఎస్.కె. ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వెల్డింగ్, ఫిట్టింగ్, గ్రైండింగ్, గ్యాస్ కట్టింగ్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. 18 50 ఏళ్ల వయస్సు కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు.

***జీతాలు ఇలా ఉన్నాయి:***

వెల్డర్లకు రూ.14,000ల–16,000, మిక్స్ స్కిల్స్‌కు రూ.16,000%–20,000,ఫిట్టర్లకు రూ.14,000 –20,000,, గ్యాస్ కట్టర్లకు రూ.12,500%–%18,000 చెల్లించనున్నారు. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు ఉద్యోగ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని, www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. వివరాలకు: 9059529377, 9000385863, 7386809422, 9866465024 ఈమెయిల్: rajsekhar@yskinfotech.com

## తాండూరులో ఘనంగా జరిగిన వికాస్ జ్యోషి,స్నేహల రిసెప్షన్ వేడుకలు

**తాండూరు మేజర్ న్యూస్ :(మే 15)**

- పెద్ద ఎత్తున హాజరైన నేతలు, పలువురు.
- నూతన వధువరులను ఆశీర్వాదించిన పలువురు.

తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నేత వికాస్ జ్యోషి,స్నేహల వివాహ రిసెప్షన్ వేడుకలు గురువారం నాడు రాత్రి తాండూరు టౌన్ లో అంగరంగా వైభావంగా జరిగాయి.టౌన్ లోని పాతకుంటలో గల వినాయక పక్షన్ హల్ లో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు.ఐదు రోజుల క్రితం వికాస్ జ్యోషి, స్నేహ ల వివాహం రాజన్న జిల్లా వేములవాడ లో జరుగగా, రిసెప్షన్ వేడుకలను తాండూరు ఏర్పాటు చేసి ఘనంగా చేశారు.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్బిఓఎల్.ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, తో పాటు పలువురు నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

